## మౌలిక వసతుల కల్పనకు కృషి



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన కౌన్సిలర్

తుర్కయాంజాల్, డిసెంబర్ 20 : వార్డు పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని మున్సిపాలిటీ కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ శాంతినగర్ కాలనీలో రూ.16 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలంతా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దన్నారు. కార్యక్రమంలో శాంతినగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

కడ్తాల్, డిసెంబర్ 20 : తలకొండపల్లి ఎంపీపీ నిర్మలపై ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానం చేశారు. బుధవారం కందుకూరు ఆర్డీవో సూరజ్‌కుమార్‌ను ఎంపీటీసీలు కలిసి అవిశ్వాస తీర్మానం పత్రాలను అందజేశారు. మండలంలో 12 మంది ఎంపీటీసీలకుగానూ ఏడుగురు సభ్యులు ఎంపీపీకి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలికారు. ఆర్డీవోను కలిసిన వారిలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జోగు రమేశ్, అంబాజీ, సుధాకర్‌రెడ్డి, సునీత, హేమ, పెంటమ్మలు ఉన్నారు.

## అందుబాటులో సబ్సిడీ చాప్ కట్టర్లు

మొయినాబాద్, డిసెంబర్ 20 : సబ్సిడీతో చాప్ కట్టర్‌లను పంపిణీ చేయనున్నట్లు అమ్డాపూర్ పశువైద్యాధికారి దేవిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గడ్డికత్తిరించు యంత్రం అందుబాటులో ఉందని ఎస్సీ, ఎస్టీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశ్వకర్మ కంపెనీ వాళ్లు రూ.48 వేలు నిర్ణయించగా.. అందులో రూ.10 వేలు సబ్సిడీ పోను రూ.38 వేలు రైతులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. వర్ష కంపెనీ వారు యంత్రం ధర రూ.46, 500లు నిర్ణయించగా రూ.10 వేలు సబ్సిడీ పోను రూ.36500 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## రంగాపూర్ ఉచిత వైద్య శిబిరం



రంగాపూర్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మంచాల, డిసెంబర్ 20 : మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో బుధవారం నగరానికి చెందిన కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ డబ్బీకార్ మమత ప్రారంభించారు. శిబిరంలో వంద మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సయ్యద్ కామ్రాన్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి విక్టోరియా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

షాబాద్, డిసెంబర్ 20: మండలంలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో గురువారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనలో భాగంగా గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఎస్ఈ, ఏడీ, డీఈఈ, ఏఈ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

**PUBLIC NOTICE**

General Public is hereby informed that my client L.Appa Rao, S/o. Lachaiah is intend to purchase the Plot bearing No. 17, admeasuring 300 sq.yds. in Sy.Nos. 6 to 11, 13 to 18 and 20 Parts, situated at Midhilapuri, Phase-II of Hathiguda Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, bounded by North: 25 Ft. wide Road, South: Plot No. 14, East: 25 Ft. wide Road, West: Plot No. 16 from the Original Owner Kotagiri Siva Prasad, S/o. K.Srisailam.

Any person having any right, title, interest, claim or demand of any nature whatsoever in respect of the said open Plot are hereby required to make the same known in writing along with the documentary proof thereof, to the undersigned within seven days from the date of publication hereof, failing which my client will proceed with sale transaction, without any reference to such claims and the claims if any, shall be deemed to have been given up or waived.

**V. VENU MADHAV,** Advocate
H.No. 1-7-7/1A,
Opp: Chaitanya High School,
Chaitanyapuri, Hyderabad-60,
Email: vmchowdary@gmail.com,
**Ph: 9959315959, 8555049832.**



బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, తదితరులు

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

బడంగ్‌పేట, డిసెంబర్ 20: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని బడంగ్‌పేట డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ తెలిపారు. బుధవారం బాలాపూర్‌లో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మాట్లాడారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవతో మన ఊరు-మన బడి కింద కోట్ల నిధులు మంజూరు చేయించి పాఠశాలలను అభివృద్ధి చేయించారని గుర్తుచేశారు.



మహేశ్వరం డిపో మేనేజర్ ఎం.మోహన్‌రెడ్డికి గోల్డ్ మెడల్ అవార్డును అందజేస్తున్న ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి చందన్‌మిత్ర తదితరులు

## డిపో మేనేజర్‌కు గోల్డ్ మెడల్ అవార్డు ప్రదానం

మహేశ్వరం, డిసెంబర్ 20: మహేశ్వరం డిపో మేనేజర్ ఎం.మోహన్‌రెడ్డికి ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా 2022-23 సంవత్సరం గోల్డ్ మెడల్ అవార్డును ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి చందన్‌మిత్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డికాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

## లింక్ రోడ్లు కబ్జాకు గురి కాకుండా చర్యలు చేపట్టాలి

మన్సూరాబాద్, డిసెంబర్ 20: కాలనీల్లో కబ్జాకు గురవుతున్న లింక్ రోడ్ల పరిరక్షణకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కోరారు. ఎల్లారెడ్డికాలనీ, పవనగిరికాలనీ, లక్ష్మీభవానీ కాలనీల్లో లింకు రోడ్లు కబ్జాకు గురవుతున్న విషయాన్ని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన బుధవారం ఆయా కాలనీల్లో పర్యటించి సమస్యలను పరిశీలించి మాట్లాడారు. అనుమతులు లేని లేఅవుట్లతో కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కాలనీల్లోని భూములను కబ్జాకు పాల్పడుతున్నారని.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సత్యం, శ్రీనివాస్, హరినాథ్, నవీన్‌రావు, మహ్మద్ యాసీన్, కేదర్నాథ్, వెంకట్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యను పరిష్కరించండి



డీసీ అరుణ కుమారికి వినతిపత్రం అందజేస్తున్న పున్న గణేశ్ నేత

ఆర్కేపురం, డిసెంబర్ 20 : సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ రోడ్డు నం.1లో ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్ కాలనీ నుంచి వచ్చే వరద నీరు నిలుస్తుందని, అయిదు నెలలక్రితం కాంట్రాక్టర్ సీసీ రోడ్డు తవ్వి వదిలిపెట్టారని ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేశ్ నేత పేర్కొన్నారు. కాంట్రాక్టర్ లెవల్ చూసి వరద నీరు నిలువకుండా సీసీ రోడ్డు నిర్మించకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెంటనే అసరమైన చర్యలు తీసుకోవాలని సరూర్‌నగర్ ఉప కమిషనర్ అరుణ కుమారికి బుధవారం కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు నెలలుగా సీసీ రోడ్డు పనులు పెండింగ్‌లో ఉండటంతో కంకర రాళ్లు తేలడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందుకు స్పందించిన ఉప కమిషనర్ వెంటనే ఈఈ శ్రీనివాస్‌తో మాట్లాడి కాంట్రాక్టర్‌తో వెంటనే పనులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, శివ, దుర్గ ప్రసాద్, మణికంఠ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ఆదుకోవాలి

కందుకూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కార్మికులకు మద్దతుగా ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గం బాధ్యులు అమరేందర్, మండల ఇన్‌చార్జి గూడూరు భాస్కర్ కార్మికులతో కలిసి తాసీల్దార్ గోపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తీసుకొచ్చి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆటో కార్మికులు రోడ్డున పడేశారని.. దీంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.

## ఘనంగా వింటర్ ఫెస్ట్ వేడుకలు



తయారు చేసిన వంటలను విక్రయిస్తున్న విద్యార్థులు

యాచారం, డిసెంబర్20: తక్కళ్లపల్లితండా సమీపంలో ఉన్న సెయింట్ గ్రిగోరియస్ పబ్లిక్ పాఠశాలలో వింటర్ ఫెస్ట్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల వంటకాలు, తినుబండారాలను తోటి విద్యార్థులు విక్రయించి ఆహ్లాదకరమైన వాతావరణంలో విభిన్న రుచులను ఆస్వాదించారు. కొంత మంది తల్లిదండ్రులు అక్కడ విక్రయించిన వస్తువులకు వచ్చిన డబ్బులను చారిటి కింద ప్రిన్సిపాల్ ఎస్ఆర్ రాచెల్‌కు అందజేశారు. అనంతరం విద్యార్థులు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌కి సంబంధించిన వస్తువులు, మెహందీ డిజైన్స్, హోమ్‌మేడ్ ట్రీట్స్ ప్రదర్శన, ఆటపాటలు, నృత్యాలతో విద్యార్థులు అలరించారు.

## సంత్‌గాడ్గే బాబాకు నివాళి



పూలమాలేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

మన్సూరాబాద్, డిసెంబర్ 20: స్వచ్ఛభారత్ స్ఫూర్తి ప్రదాత సంత్ గాడ్గే బాబా వర్ధంతిని నాగోల్ డివిజన్ పరిధి సాయినగర్‌కాలనీలో బుధవారం తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపూర బ్రహ్మయ్య, ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. బీఎన్‌రెడ్డి మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీప్రసన్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జీహెచ్ఎంసీ కార్మికులకు, వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ మహిళా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, నాయకులు ఎంవీ రావు, పగడాల ఎల్లయ్య, నాగిళ్ల యాదగిరి, పగడాల ఉమాపతి, వెంకటేశ్, పున్నం రాములు, జూపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

## శ్రీగురు దత్తాత్రేయ సామూహిక నవమ సప్తాహ గురుచరిత్ర పారాయణం

ఆర్కేపురం, డిసెంబర్ 20 : ఆర్కేపురం డివిజన్ అల్కాపురిలోని శృంగేరి శంకరమఠంలో శ్రీగురు దత్తాత్రేయ జయంతి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జయంత్రి మహోత్సవాల్లో భాగంగా గణపతి పూజ, విశేష మండపారాధన, అర్చన, దత్తాత్రేయ పారాయణం పలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శృంగేరి శంకరమఠం బ్రాంచ్ హెడ్ కేవీ.శ్రీనివాస్, వీఆర్.గౌరీశంకర్, విశ్వనాథ్, శోభనాద్రి, సూర్యనారాయణరావు, గౌరీభాస్కర్, ముదికొండ శంకర్‌శర్మ, సూరివ్యాస్‌కుమార్, నరసింహామూర్తి, సుధాకర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

